'ఫారెస్టులో ప్లాస్టిక్‌ను నిషేధించాలి'

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, మే 30 : అమ్రాబాద్ టైగర్‌రిజర్వు ఫారెస్టులో ప్లాస్టిక్‌ను నిషేధించాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్టుని పూర్తిగా ప్లాస్టిక్ రహితంగా చేయాలని, ఆదిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. వాడి పడేసే ప్లాస్లిక్ కవర్ల వల్ల అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్టులోని జంతువులకు హాని జరుగుతుందని, అటవీ ప్రాంతం మొత్తం ప్లాస్టిక్ రహితంగా మార్చాలని కోరారు. నాగర్‌కర్నూల్ నుంచి శ్రీశైలం రహదారి నల్లమల అటవీ మీదుగా వెళ్లే ప్రయాణికులు ప్లాస్టిక్ వస్తువులను వాడొద్దని ప్రత్యామ్నాయం వైపు ఆ లోచించాలని పిలుపునిచ్చారు. అధికారు లు చెక్‌పోస్టు ఏర్పాటు చేసి ప్రయాణికులు ప్లాస్టిక్ కవర్లు తీసుకపోకుండా జాగ్రత్త వ హించాలన్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్టు పరిధిలోని గ్రామాల తరలింపు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్, అటవీశాఖ, పంచాయతీరాజ్‌శాఖ, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు పాల్గొన్నారు..

అచ్చంపేట మండలంలోని ఉమామహేశ్వర క్షేత్రంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ గురువారం ప్రత్యేక పూజలు చేశారు. కాగా ఆలయ అధికారులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి పూజల అనంతరం తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సుధాకర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

- అచ్చంపేట, మే 30

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

కల్వకుర్తి, మే 30 : కల్వకుర్తి ప్రభు త్వ కమ్యూని టీ దవాఖాన లో గురువారం కర్కస్ తండా బాధిత కుటుంబాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి పరామర్శించారు. తలకొండపల్లి మండల కేంద్రంలోని చౌరస్తాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని కర్కస్ తండాకు చెందిన కృష్ణానాయక్ మృతి చెం దాడు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చా రు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి దవాఖానలో బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. కృష్ణానాయక్ భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు ఉన్నారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్పీకి సన్మానం

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న నాయకులు

వెల్దండ, మే 30 : మండల బీఆర్ఎస్ నాయకులు గురువారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆర్ఎస్పీ గెలుపు ఖాయమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఐజాక్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ నిరంజన్, మాజీ సర్పంచ్ తిరుమల రావు, మాజీ ఉపసర్పంచ్ నర్సింహ ముదిరాజ్, మాజీ జెడ్పీటీసీ జంగయ్య, అశోక్, రవి, ప్రసాద్, శ్రీను పాల్గొన్నారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

వెల్దండ, మే 30 : జనుము, జీలుగు విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్ సీతారామారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో సబ్సిడీ విక్రయ విత్తన కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ రవికుమార్, ఏవో మంజుల, సింగిల్ బెల్ట్ సొసైటీ సీఈవో శ్రీనివాసులు, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

బడిబయటి పిల్లలంతా

బడిలో నమోదు కావాలి

- ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేయండి
- పునఃపారంభం నాటికి పుస్తకాలు, నోట్ బుక్కులు, యూనిఫాంలు సిద్ధం చేయాలి
- కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, మే 30 : జూన్ 3 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించి బడిబయటి పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత కలెక్టరేట్ సముదాయంలో జిల్లా, మండల విద్యాశాఖాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యా ప్రమాణాల అమలు, అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతుల పనుల పురోగతి, పాఠశాలలు తెరిచేలోపు విద్యార్థులకు న్యాయమైన ఏకరూప దుస్తులు తయారు చేసి అందివ్వడం బడిబాట కార్యక్రమం నిర్వహణ సంబంధిత విషయాలపై కలెక్టర్ పలు సూచనలు సలహాలు అందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలనే లక్ష్యంతో అధికారులు సంసిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి విద్యార్థి పాఠశాలల్లో ఉండాలి, వారికి విద్య అందాలనే ధృడ సంకల్పంతో అంకుటిత దీక్షతో విద్యాశాఖ పనిచేయాలన్నారు. పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాల సరఫరా విధానాన్ని విద్యాశాఖాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏకరూప దుస్తులు త్వరితగతిన మహిళా సంఘాల ద్వారా రోజుకు 5 వేల ఏక రూప దుస్తులు సిద్ధమవుతున్నాయని, నిర్దేశిత గడువు తేదీలోగా సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతు పనులు మండలాల వారీగా వాటి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. బడిబాట కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించడానికి మూడు కేటగిరీల వారీగా విద్యార్థినీ, విద్యార్థులను గుర్తించాలని, బడుల్లో చేర్చే సమయానికి అంతా సిద్ధం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా అంగన్‌వాడీ నుంచి ప్రాథమిక పాఠశాలకు, ప్రాథమిక పాఠశాల నుంచి ఉన్నత పాఠశాలకు విద్యార్థులు నమోదు అయ్యేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పురోగతి పనులను క్షేత్రస్థాయిలో ఎంఈవోలు సందర్శించి పూర్తయ్యేలా చర్యలు చేపట్టమని, ఈ విద్యా సంవత్సరం చేపట్టబోయే విధివిధానాలపై చర్చించి బడిబాట కార్యక్రమం నిర్వహణపై సూచనలు, సలహాలు అందించారు. విద్యా విధానాలను ప్రతిరోజు చేపట్టే కార్యక్రమాలను వాట్సప్ గ్రూపుల్లో పొందు పరచాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు కుమార్‌దీపక్, సీతారామారావు, ప్రభుత్వ పరీక్షల నిర్వహణాధికారి రాజశేఖర్‌రావు, వివిధ శాఖల సంక్షేమ శాఖాధికారులు పాల్గొన్నారు.

శ్రీపురం పాఠశాలను పరిశీలిస్తున్న కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

జూన్ 9వ తేదీన జరగబోయే గ్రూప్-1 పరీక్షకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఉదయ్‌కుమార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతూ జూన్ 9న జరగబోయే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలో 18 గ్రూప్-1 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 5221 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు కావాల్సిన కనీస సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు అబ్జెక్టివ్ ప్రశ్నలతో ఓఎంఆర్ పద్ధతిలో పరీక్ష జరగనుందని, అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి ఉదయం 9 గంటల నుంచి అనుమతిస్తామన్నారు. అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తమ వెంట తీసుకురావద్దని, బూట్లను ధరించవద్దని సూచించారు. పరీక్షా కేంద్రం చుట్టూ 144 సెక్షన్ విధించనున్నట్లు తెలిపారు.

పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలి

పాఠశాలలు పునఃప్రారంభం అయ్యేనాటికి మౌలిక వసతులు సిద్ధం కావాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ ఆదేశించారు. గురువారం నాగర్‌కర్నూల్ మండలంలోని శ్రీపురం గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా చేపట్టిన మరమ్మతు పనులు, మౌలిక సదుపాయాలు వేగవంతంగా పూర్తి చేయడమే కాకుండా నాణ్యతతో కూడిన పనులు జరగాలని ఆదేశించారు. తాగునీటి వసతి, వంటగది, మరుగుదొడ్లు సహా చిన్న చిన్న మరమ్మతు పనులు పూర్తి చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట స్ట్రాంగ్ టీచర్ వెంకటేశ్వర్లశెట్టి, ఇంజినీరింగ్ అధికారులు ఉన్నారు.

నకిలీ విత్తనాలతో జాగ్రత్త

ఉప్పునుంతల, మే 30 : వానకాలం సాగులో భాగంగా రైతులు నకిలీ విత్తనాలతో జాగ్రత్తగా ఉండాలని ఏఈవో మంజుల సూచించారు. గురువారం మండలంలోని కొత్తరాంనగర్‌లో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్తి, మొక్కజొన్న విత్తనాలు కొనేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. విత్తనాలు కొన్నాక తప్పనిసరిగా రసీదు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

చెరువు తూం పరిశీలన

బల్మూరు, మే 30 : మండలంలోని తుమ్మెన్‌పేట ఊరచెరువు తూమును నీటిపారుదలశాఖ అధికారులు గురువారం పరిశీలించినట్లు కార్యదర్శి ఫజాల్ తెలిపారు. కొన్ని రోజుల కిందట జరిగిన మండల సమావేశంలో సభ్యులు చెరువు తూము పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ దృష్టికి తీసుకొచ్చారు. సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించడంతో ఏఈ సందీప్‌రెడ్డి తూము, చెరువును పరిశీలించారు. నివేదికలను ఉన్నతాధికారులకు పంపించినట్లు ఆయన తెలిపారు. ఏఈ వెంట నాయకులు సుధాకర్‌గౌడ్, ఇరుపతిరావు, రాజు, శ్రావణ్, అనిల్, సురేశ్ ఉన్నారు.

ప్రతిఒక్కరూ ఓటర్‌గా నమోదు చేసుకోవాలి

వెల్దండ, మే 30 : సింగిల్ విండో సొసైటీలో రైతులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు. గురువారం వెల్దండ సింగిల్ విండో కార్యాలయంలో రైతులచే ఆయన నూతన ఓటర్ నమాదును చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రతిఒక్కరూ సొసైటీలో ఓటు హక్కును పొంది ఉండాలన్నారు. కార్యక్రమంలో నాయకుడు తిరుపతిరెడ్డి, రైతులు ఉన్నారు.

నేడు మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నిక

కొల్లాపూర్ రూరల్, మే 30 : కొల్లాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నిక శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించనున్నారు. చైర్‌పర్సన్ ఎన్నిక లాంఛనప్రాయమే అయిన అధికార పార్టీలో మాత్రం గ్రూప్ తగాదాలను సృష్టించింది అని చెప్పవచ్చు. మెజార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా చైర్‌పర్సన్ ఎన్నిక జరుగుతోందని అధికార పార్టీకి చెందిన కొందరు కౌన్సిల ర్లు విమర్శిస్తున్నారు. మంత్రి జూపల్లి కృష్ణారా వు కౌన్సిలర్లకు నచ్చచెప్పినట్లు సమాచారం. ఏ ది ఏమైనా మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నిక అధికార పార్టీలో పెద్ద కుదుపు తీసుకొచ్చిందని చెప్పవచ్చు. ఉదయం 11గంటలకు మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక ఉంటుంది. ఎన్నికక సం బంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసన్ తెలిపారు. ఎన్నికల అధికారిగా ఆర్డీవో నాగరాజు హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

దశాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ సీతారామారావు

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సీతారామారావు

నాగర్‌కర్నూల్, మే 30 : నాగర్‌కర్నూల్ జిల్లాలో జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు ఆదేశించారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సన్నద్ధతపై అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. వేడుకల ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ప్రభుత్వం ఆదేశాల ప్రకారం తెలంగాణ ఆవతరణ దినోత్సవ దశాబ్ది వేడుకలను నాగర్‌కర్నూల్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జూన్ 2వ తేదీన ఉదయం 9 గంటలకు జాతీయ పతాక ఆవిష్కరణ కలెక్టర్ ఉదయ్‌కుమార్‌చే జరుగుతుందని, వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి పతాకావిష్కరణ అనంతరం సందేశం ఉంటుందన్నారు. అన్ని శాఖల అధికారులు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని పేర్కొన్నారు. మండల కార్యాలయాల్లో, గ్రామ పంచాయతీల్లో జెండా విష్కరణ కార్యక్రమం జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, సీ సెక్షన్ సూపరింటెండెంట్ జాకీర్‌అలీ, అన్నిశాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

మారుతున్న చట్టాలపై అవగాహన ఉండాలి

- ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ వైభవ్ రఘునాథ్

నాగర్‌కర్నూల్, మే 30 : దేశంలో మారుతున్న చట్టాలు, వాటి సెక్షన్లపై ప్రతి పోలీస్ అధికారి అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పేర్కొన్నారు. గురువారం ఎస్పీ కార్యాలయ సమావేశ మందిరంలో అవగాహన సమావేశాన్ని నిర్వహించి పలు చట్టాలు, మారిన సెక్షన్లపై పోలీస్ అధికారులకు అవగాహన కల్పించారు. దేశంలోని ఉన్న చట్టాలను పేరు మార్చే దిశలో భాగంగా చట్టాల్లో ఉన్న కొన్ని సెక్షన్లను తొలగించడం, కొన్ని సెక్షన్లను మారుతున్న కాలానికి అనుగుణంగా చేర్చడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ప్రతి జిల్లా నుంచి నలుగురు పోలీస్ ఆఫీసర్లు అదనపు ఎస్పీ సీ.హెచ్ రామేశ్వర్, ఎస్‌బీ సీఐ శ్రీనివాస్, ఎస్‌బీ ఎస్సై రమేశ్, ఎలక్షన్ సెల్ ఎస్సై గురుస్వామిలను నియమించినట్లు ఎస్పీ తెలిపారు. హైదరాబాద్‌లో ఉన్న రాష్ట్ర పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో న్యూ క్రిమినల్ చట్టాలపై వారం రోజులపాటు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మారుతున్న చట్టాలలో సెక్షన్ల మీద జిల్లాలో ఉన్న పోలీస్ ఆఫీసర్లు అందరికీ అవగాహన కల్పించే సెంటర్‌లో ట్రైనింగ్ తీసుకున్న ఆఫీసర్లతో జిల్లాలో ఉన్న పోలీస్ ఆఫీసర్లకు దశల వారీగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ ట్రైనింగ్ అదనపు ఎస్పీ రామేశ్వర్ ఆధ్వర్యంలో నడుస్తుందన్నారు.

బీచ్ టార్గెట్ బాల్ పోటీల్లో సత్తా చాటిన జట్లు

ఫైనల్‌లో సత్తా చాటిన బాలుర జట్టు

అచ్చంపేట రూరల్, మే 30 : బీచ్ టార్గెట్ బాల్ పోటీల్లో బాలురు, బాలికల జట్లు సత్తా చాటాయని రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు రేవంత్, కోచ్ పద్మ గురువారం ప్రకటనలో తెలిపారు. 2వ సీనియర్ బీచ్ టార్గెట్‌బాల్ నేషనల్ చాంపియన్‌షిప్ పోటీలు ఈనెల 27 నుంచి 30 వరకు మహారాష్ట్రలోని గుహాగర్ బీచ్‌లో నిర్వహించారు. ఫైనల్‌లో తెలంగాణ బాలుర జట్టు గోవాపై 08-05 తేడాతో విజయం సాధించగా.. బాలికల జట్టు తమిళనాడుతో జరిగిన మ్యాచ్‌లో 01-02 ఓటమి చెంది ద్వితీయస్థానంలో నిలిచిందన్నారు. కాగా బీచ్ టార్గెట్‌బాల్ నేషనల్ స్థాయిలో నల్లమల క్రీడాకారులు, ఉమ్మడి జిల్లాకు చెందిన వారు ఉన్నట్లు బీచ్ టార్గెట్ బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బాబూనాయక్ తెలిపారు. అందులో ఉదయ్‌కిరణ్ (బీకే లక్ష్మాపూర్‌తండా, అమ్రాబాద్ మండలం), దేవ్‌సింగ్ (బక్కలింగయ్యపల్లి, అచ్చంపేట మండలం), అరవింద్ (కిష్టంపల్లితండా, వంగూరు మండలం), దేవేందర్ (దేవులతండా, అచ్చంపేట మండలం), ప్రకాశ్ (లింగంపల్లితండా, నారాయణపేట జిల్లా) ఉన్నట్లు బాబూనాయక్ పేర్కొన్నారు.

అక్రమంగా ఒండ్రు తరలింపు

లింగాల, మే 30 : మండలంలోని ధారారంలో అక్రమంగా ఒండ్రుమట్టిని తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లు, జేసీబీని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై జగన్‌మోహన్ తెలిపారు. ధారారం శివారులోని చీకటి చెరువు నుంచి అక్రమంగా ఒండ్రు మట్టిని తరలిస్తుండగా గురువారం దాడులు నిర్వహించి జేసీబీని, నాలుగు ట్రాక్టర్ల పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు. ఇరిగేషన్‌శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఎల్ ఈడీ లైట్ల వితరణ

బల్మూరు, మే 30 : మండలంలోని కొండారెడ్డిపల్లిలో ఎమ్మెల్యే వంశీకృష్ణ సహకారంతో 90ఎల్ఈడీ బల్బులను వితరణ చేయడంపై గ్రామాస్తులు గురువారం హర్షం వ్యక్తం చేశారు. గ్రామానికి బల్బులు కావాలని ఎమ్మెల్యేను కోరడంతో ఆయన వెంటనే పంపించి గ్రామంలో వీధి స్తంభాలకు లైట్లు వేయించారు.

నేడు ఎంపీడీవోకు సన్మానం

ఉప్పునుంతల, మే 30 : మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎంపీడీవో లక్ష్మణ్‌రావుకు ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ అరుణాసర్సింహారెడ్డి, కార్యాలయ సిబ్బంది గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

రేపు బొడ్రాయి వార్షికోత్సవం

ఉప్పునుంతల, మే 30 : మండల కేంద్రంలో జూన్ 1న బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కమిటీసభ్యులు, దేవస్థానకమిటీ సభ్యులు తెలిపారు. శనివారం ఉదయం 8 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, అన్ని దేవతా విగ్రహాలకు అభిషేకాలు, విశేష అలంకరణ, 10 గంటలకు బొడ్రాయికి జలాభిషేకం, 11గంటలకు ఆలయ ప్రాంగణంలో హోమం, పూర్ణాహుతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు, మధ్యాహ్నం ఒంటిగంటకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 3 గంటల నుంచి బోనాల కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

అందుబాటులో దొడ్డు రకం వరి విత్తనాలు

బిజినేపల్లి, మే 30 : మండలంలోని పాలెం కృషి విజ్ఞాన కేంద్రంలో దొడ్డు గింజ వరి రకం జెజిఎల్ 24423 పౌండేషన్ విత్తనం అందుబాటులో ఉందని కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ రకం 125 రోజుల్లో పంటకాలం పూర్తవుతుందన్నారు. 24 కిలోల బస్తా 1100 రూపాయలకు కేవీకేలో అమ్మడం జరుగుతుందన్నారు. కావాల్సిన రైతులు వరి విత్తనాలను తీసుకెళ్లాలని సూచించారు.

ఉపాధిహామీ పనులు సద్వినియోగం చేసుకోవాలి

చారకొండ, మే 30 : జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా చేపడుతున్న పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఉపాధిహామీ పనులు, నర్సరీలో మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పనులకు కూలీలు అధికంగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ వహించి హరితహారంలో మొక్కలను నాటుటకు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలకు ఇచ్చిన టార్గెట్ ప్రకారం మొక్కలు తప్పనిసరిగా నాటి సంరక్షణ చేయాలని చెప్పారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి గణేశ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, SEETHAVARI SAILATHA D/o SEETHAVARI GAJENDAR (Old Name), H.No: 40-8, Bandar nagar, Wanaparthy Town & Dist, Telangana State, hereby declare that my name is changed as AYYOMOLA LATHA W/o AYYOMOLA NAVEEN KUMAR (New Name)

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడికి పరామర్శ

పెద్దయ్యయాదవ్‌ను పరామర్శిస్తున్న నాయకులు

చారకొండ, మే 30 : బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నకినమోని పెద్దయ్యయాదవ్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములుయాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీనివాస్ యాదవ్ గురువారం నిమ్స్ దవాఖానలో పరామర్శించారు. పెద్దయ్యయాదవ్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. పరామర్శించిన వారిలో ఆ సంఘం నేతలు జూపల్లి రాములుయాదవ్, శ్రీశైలంయాదవ్, శ్రీశైలంయాదవ్, శంకర్‌యాదవ్ ఉన్నారు.

లూజు విత్తనాలు కొనొద్దు

- ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసిన ఏఈవోలు

ఐనోల్‌లో ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఈఏవో విజయకుమార్

అచ్చంపేట రూరల్, మే 30 : మండలంలోని ఏఈవోలు తమ పరిధిలోని గ్రామాల్లో ఉన్న ఫర్టిలైజర్ దుకాణాలను గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విత్తనాలు కొనుగోలు చేసిన ప్రతి రైతుకూ బిల్లు ఇవ్వాలని దుకాణ యజమానులకు సూచించారు. ఘనపూర్, నడింపల్లి, పల్కపల్లి, లింగోటంతండా, ఐనోల్, పుల్జాల, అచ్చంపేటలోని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసి రైతులతో మాట్లాడారు. వానకాలం సాగుకు ముందే విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలన్నారు. లూజు విత్తనాలను పొరపాటున కూడా కొనకూడదని, ఏ దుకాణంలో విత్తనాలు కొనుగోలు చేసినా వెంటనే రసీదును తీసుకోవాలన్నారు. ఖాళీ విత్తన ప్యాకెట్‌తోపాటు బిల్లును పంటచేతికొచ్చేవరకు జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. వ్యవసాయశాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల వద్దనే విత్తనాలు, పురుగుల మందులు, ఎరువులను తీసుకోవాలని, దళారులను నమ్మితే ఇబ్బందులు పడతారని హెచ్చరించారు.